కేంద్ర పథకాలను గడపగడపకూ చేర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధానకార్యదర్శి ఏడెల్లి అజయ్‌కుమార్

నల్లకుంట, సెప్టెంబర్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన వారికి అందించడానికి పార్టీశ్రేణులు కృషిచేయాలని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధానకార్యదర్శి ఏడెల్లి అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి, పార్టీశ్రేణులు గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. శుక్రవారం బీజేపీ బాగ్ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు నాగరాజుచారి ఆధ్వర్యంలో సేవా పక్షం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈనెల 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు సేవా పక్షం కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చుక్క జగన్, కెంచె చంద్రశేఖర్, ఇమిడి రఘునందన్, వెంకటేష్, ఏడెల్లి బాలు, యోగేష్‌గౌడ్, రాజు, ఆంజనేయులు, పరమేష్‌యాదవ్, రాంరెడ్డి, షరీఫ్ అహ్మద్, ఎల్.శ్రీనివాస్, చిట్టిబాబు, కనకలక్ష్మి, సుజాత, విజయలక్ష్మి, స్వాతి, గీత, రాజ్యలక్ష్మి, రఘుచారి, ముఖేష్, బాలకృష్ణ, దుర్గా, రాజశేఖర్, కిరణ్, విజయ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లను గవర్నర్, రాష్ట్రపతి ఆమోదించాలి



మాట్లాడుతున్న జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్

బర్కత్‌పుర, సెప్టెంబర్ 12 (ఆంధ్రజ్యోతి): పోరాటాల ఫలితంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా జీవో జారీ చేసిందని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్ అన్నారు. ఈ రిజర్వేషన్లను రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతి ఆమోదించి, బీసీలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మోతీమార్కెట్‌లోని మహాసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లును ఆమోదించి, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. జీవోకు చట్టబద్ధత లభించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. జీవోకు చట్టబద్ధత కల్పించడానికి గవర్నర్, రాష్ట్రపతి ఆమోదించడానికి రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కృషిచేయాలన్నారు. పార్టీలపరంగా 42 శాతం రిజర్వేషన్లు అవసరం లేదని, చట్టపరంగా బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి జీవో జారీ చేసిన తర్వాతనే స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలని కోరారు.

16న హక్కుల నేత బొజ్జా తారకం వర్ధంతి సభ

బర్కత్‌పుర, సెప్టెంబర్ 12 (ఆంధ్రజ్యోతి): హైకోర్టు సీనియర్ న్యాయవాది, హక్కుల నేత బొజ్జా తారకం 9వ వర్ధంతి సభ ఈ నెల 16న నిర్వహిస్తున్నట్లు బొజ్జా తారకం ట్రస్ట్ ప్రధానకార్యదర్శి గనుముల జ్ఞానేశ్వర్ తెలిపారు. శుక్రవారం కాచిగూడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 16న సాయంత్రం 5 గంటలకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ కె.లింగయ్య అధ్యక్షత వహిస్తారన్నారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, గౌరవఅతిథిగా రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్, ప్రముఖ రచయిత నాందిగామ్ కృష్ణారావు, కవి, విమర్శకులు నాళేశ్వరం శంకరం, సమతా సైనికదళ్ జాతీయ మాజీ అధ్యక్షుడు ఎస్.చంద్రయ్య, న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ తదితరులు హాజరవుతారని ఆయన తెలిపారు.

స్వచ్ఛ డివిజన్‌కు ప్రజలు సహకరించాలి



పారిశుధ్య కార్మికులకు చెత్త రిక్షాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ఉమాదేవి

బర్కత్‌పుర, సెప్టెంబర్ 12 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ డివిజన్‌గా కాచిగూడను తీర్చిదిద్దడానికి స్థానిక ప్రజలు సహకరించాలని కార్పొరేటర్ కన్నె ఉమాదేవి కోరారు. శుక్రవారం నింబోలిఅడ్డాలోని డివిజన్ అభివృద్ధి కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులకు చెత్తరిక్షాలను ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. స్థానిక ప్రజలు చెత్త రిక్షాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మురికిచెత్తను రోడ్లపై వేయొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, ఎస్ఎస్.తిరుపతినాయక్, బీజేపీ నాయకులు మల్లికార్జున్, భీమ్‌రాజ్, ఆర్.సంతోష్, రామకృష్ణ, చందు తదితరులు పాల్గొన్నారు.

బంగారు గొలుసు చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

అంబర్‌పేట, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఆధార్ కార్డు కోసం ఇంటికి వచ్చి, అమ్మమ్మ మెడలోని బంగారు గొలుసును తెంపుకుపోయిన వ్యక్తిని అంబర్‌పేట పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. సీఐ కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... గోల్నాక శంకర్‌నగర్‌లో నివాసం ఉంటున్న ప్రసాద్ ప్రైవేట్ ఉద్యోగి. అతడు తన మొదటి భార్యతో విడిపోయి శంకర్‌నగర్‌లో రెండో భార్యతో కలిసి ఉంటున్నాడు. అతని మొదటి భార్య కుమారుడు బ్రిజేష్‌పాల్(20) బోరబండలోని తన స్నేహితులతో కలిసి ఉంటున్నాడు. ఈనెల 7వ తేదీ ఆదివారం బ్రిజేష్‌పాల్ తన ఆధార్ కార్డు కోసం గోల్నాకలోని తన ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో అతని అమ్మమ్మ రాజకుమారి ఇంట్లో ఒంటరిగా ఉంది. దీంతో బ్రిజేష్‌పాల్ అమె మెడలోని 28 గ్రాముల బంగారు గొలుసును తెంపుకుని పారిపోయాడు. ఈ ఘటనపై ఆమె అంబర్‌పేట పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. అయితే నిందితుడు శుక్రవారం తిలక్‌నగర్‌లో బంగారు గొలుసును అమ్మడానికి వచ్చినట్లు అంబర్‌పేట పోలీసులకు తెలిసింది. దీంతో వారు బ్రిజేష్‌పాల్‌ను అతని మిత్రుడు పర్వేజ్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

రైలులో ప్రయాణికుడి సెల్‌ఫోన్ చోరీ

బర్కత్‌పుర, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): రైలు ప్రయాణికుడి సెల్‌ఫోన్‌ను దొంగ లాక్కొని పారిపోయాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... మహబూబ్‌నగర్ జిల్లా ఆత్మకూర్‌కు చెందిన విష్ణు(25) తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కడానికి శుక్రవారం రైల్వే స్టేషన్‌కు వచ్చాడు. జేబులో ఉన్న సెల్‌ఫోన్‌ను దొంగ లాక్కొని పారిపోయాడు. విష్ణు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బ్యాగును తస్కరించిన దొంగ

రైలు ప్రయాణికుడి బ్యాగును దొంగ తస్కరించాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... కేరళ రాష్ట్రానికి చెందిన ఫరీద్(24) ముద్దేశ్వరి ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కడానికి శుక్రవారం కాచిగూడ రైల్వే స్టేషన్‌కు వచ్చాడు. 4వ నెంబర్ ప్లాట్‌ఫారం వద్ద పెట్టిన బ్యాగును దొంగ తస్కరించాడు. బ్యాగులో రూ.9వేల నగదు, దుస్తులు ఉన్నాయి. ఫరీద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

సామాజిక భవనాల ఆధునికీకరణ

ఎమ్మెల్యే ముఠా గోపాల్



గంగపుత్రకాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో ఖాళీగా ఉన్న స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ నియోజకవర్గంలోని సామాజిక భవనాలను అన్ని సౌకర్యాలతో ఆధునికీకరిస్తున్నామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం ముషీరాబాద్ డివిజన్ గంగపుత్రకాలనీలో రూ.13లక్షలతో చేపట్టిన కమ్యూనిటీహాల్ అభివృద్ధిపనులను ఎమ్మెల్యే పరిశీలిసంచారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హాల్‌లో కొనసాగుతున్న ఉపాధి రంగాల్లో ఉచిత శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కమ్యూనిటీహాల్‌ను ప్రజలకు మరింత ఉపయోగపడే విధంగా ఏర్పాట్లు చేసేందుకు ఈ నిధులు వెచ్చించనున్నట్లు తెలిపారు. మరుగుదొడ్లు, ప్రహరీ, పెన్సింగ్, కమ్యూనిటీ హాల్‌పై మరో అంతస్తు నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రతీ కమ్యూనిటీహాల్‌లో స్థానిక యువతకు, మహిళలకు ఉపాధి రంగాలోప్లి శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాలనీలో జనావాసాలకు సమీపంగా ఉన్న 33కేవీ, 11కేవీ, హైటెన్షన్ విద్యుత్ తీగలను తొలగించి బంచ్‌కేబుల్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు టి.సోమన్, శ్రీధర్‌చారి, ముచ్చకుర్తి ప్రభాకర్, బల్వంత్, నర్సింగ్‌రావు, నాని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ స్లాబ్‌కు మరమ్మతులు చేయాలి

ముషీరాబాద్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ మోహన్‌నగర్ కమ్యూనిటీ హాల్ స్లాబ్‌పై నీళ్ల నిలిచిపోవడం వల్ల పెచ్చులు ఊడుతున్నాయని, దానికి మరమ్మతులు చేయాలని మోహన్‌నగర్ దళిత జాతీయ సంఘం ప్రధానకార్యదర్శి కత్తి నర్సింగ్‌రావు, ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకుడు గండి కృష్ణమాదిగ ఎమ్మెల్యేను కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలకు ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న కమ్యూనిటీ హాల్ పైకప్పు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్ జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎన్.నర్సింగ్‌రావు, గజ్జల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పేద పిల్లలకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు



అశోక్‌నగర్ కల్చరల్, వెల్ఫేర్ అసోసియేషన్ నూతన భవనం

నేటి నుంచి అశోక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షికోత్సవం

చిక్కడపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్ అశోక్‌నగర్ కల్చరల్, వెల్ఫేర్ అసోసియేషన్ 62వ వార్షికోత్సవం ఈనెల 13, 14 తేదీల్లో అసోసియేషన్ నూతన భవనంలో జరుగుతుంది. 1963వ సంవత్సరంలో తొమ్మిది మంది కలిసి ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కె.రామ్మూర్తి అధ్యక్షతన అసోసియేషన్‌ను స్థాపించారు. సంస్థ స్థాపనలో ముఖ్య ఉద్దేశం సాంస్కృతిక, సాంఘిక సంక్షేమాన్ని కళలు, నాటకాలు, సంగీతం ద్వారా పెంపొందించడంతోపాటు అశోక్‌నగర్ కాలనీవాసులకు ఒక లైబ్రరీని ఏర్పాటు చేయడంతోపాటు కార్యక్రమాలు నిర్వహించడం లక్ష్యంగా ఈ సంస్థ ఏర్పాటైందన్నారు. ఈ సంస్థకు మొదటి అధ్యక్షులుగా రామమూర్తి, రాజగోపాల్, కేకే.శర్మ, కేవీ.రమణమూర్తి, వై.నాగభూషణ్‌రెడ్డి, కె.సత్యమూర్తి, కార్యదర్శి కె.వెంకట్రామయ్య ఈ సంస్థను సాహిత్య, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కళాక్షేత్రంగా తీర్చిదిద్దడంలో ఎంతో కృషిచేశారు. అసోసియేషన్ సౌజన్యంతో ఏర్పాటైన శారదా మహిళామండలి ఇటీవలే స్వర్ణోత్సవం కూడా జరుపుకుంది. అనంతరం అధ్యక్షుడిగా వ్యవహరించిన సీజేశాస్త్రి అసోసియేషన్ మెయిన్‌బిల్డింగ్‌కు అనుబంధంగా ఉన్న ఖాళీస్థలంలో భవనం నిర్మించేందుకు కృషి చేశారు. దీంతో అప్పటి ఎంపీ బండారు దత్తాత్రేయ సహకారంతో శంకుస్థాపన జరిగింది. అనంతరం ఏర్పడిన రామమూర్తి, బి.సూర్యప్రకాశ్ తదితరుల కార్యవర్గం నేతృత్వంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ పావనివినయ్ కుమార్ సహకారంతో నూతనభవనాన్ని సర్వాంగసుందరంగా రూపొందించారు. ప్రస్తుతం భవనంలో 60 మంది పేదపిల్లలకు ఉచితంగా తరగతులు నిర్వహిస్తున్నారు. నృత్యశిక్షణ, మహిళలకు టైలరింగ్ శిక్షణ, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భక్తిసంగీత తరగతులు, యోగాక్లాసులు, హెల్త్‌క్యాంపు, బాలవికాస్ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

గ్రూప్-1 పై హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు సత్యం



మాట్లాడుతున్న గుజ్జ సత్యం

రాంనగర్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): గ్రూప్-1 సర్వీస్ ఉద్యోగులపై హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హైకోర్టు అనేక అంశాలను లోతుగా పరిశీలించి తప్పులు వెలికితీసి, అవకతకవలు జరిగినట్లు నిర్ధారించి మూల్యాంకనంలోపాలు ఎత్తిచూపిందన్నారు. ముఖ్యంగా హైకోర్టు తీర్పులోని అంశాలపై లోతుగా పరిశీలించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలుగులో పరీక్ష రాసిన వారి జవాబు పత్రాలను సరైన విధానంలో దిద్దలేదని, అయితే డిగ్రీ కాలేజీ లెక్చరర్లు ఇంగ్లిషు, తెలుగు మాధ్యమాల్లో బోధిస్తారని వారు రెండింటినీ మూల్యాంకనం చేస్తారని కమిషన్ చెప్పిందన్నారు. తెలంగాణలో 12,381 మంది ఇంగ్లిషులో హాజరైతే 506 మంది ఎంపికయ్యారని, తెలుగులో 8,694 మంది హాజరైతే 56 మందే ఎంపికయ్యారని అన్నారు. ఉర్దూలో 10 మందికి ఒకరు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన వారి శాతాన్ని పరిశీలిస్తే తెలుగు వారికి అన్యాయం జరిగినట్లు స్పష్టమవుతుందన్నారు. అలాగే మహిళా అభ్యర్థులను 28 కేంద్రాల్లో కేటాయించగా కోఠి ఉమెన్స్ కాలేజీలోని రెండు సెంటర్లలో 71 మంది ఎంపికయ్యారని మిగిలిన 26 సెంటర్లలో 139 మంది మాత్రమే ఎంపికయ్యారని అన్నారు. ఈ రెండు సగటులను పరిశీలిస్తే అసమాతన స్పష్టంగా కనిపిస్తుందన్నారు. దీనిపై సమగ్ర న్యాయవిచారణ నిర్వహించి బాధ్యులైన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దుర్గామాత మండప ఏర్పాటు పూజ



కమలానెహ్రూ నగర్‌లో పూజలు చేసిన బీఆర్ఎస్ నాయకులు

ముషీరాబాద్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ డివిజన్ కమలానెహ్రూనగర్ బద్ధిపోచమ్మ దేవాలయం వద్ద ప్రజావెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే దుర్గామాత మండప పూజను బీఆర్ఎస్ ముషీరాబాద్ ప్రధానకార్యదర్శి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల అరుణ్‌కుమార్ పూజలు చేసి ప్రారంభించారు. శుక్రవారం బద్ధిపోచమ్మ దేవాలయంలో పూజలు చేసి దుర్గామాత మండప ఏర్పాటు పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో 28 ఏళ్లుగా దేవీనవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. 9 రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి భక్తులకు దర్శనం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు శ్రీకాంత్, ప్రవీణ్, కిరణ్, శ్రీనివాస్, సంతోష్ పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన అంబర్‌పేటకు చెందిన జి.ఆనంద్‌గౌడ్‌ను ఆ పార్టీ నగర కార్యాలయంలో గజమాలతో ఘనంగా సత్కరిస్తున్న మాజీ కార్పొరేటర్ వనం రమేష్, బీజేపీ నల్లకుంట డివిజన్ మాజీ ప్రధానకార్యదర్శి బి.సురేష్‌యాదవ్, సీనియర్ నాయకుడు వెంకటేష్‌గౌడ్ తదితరులు

\- నల్లకుంట

ఆమరణ నిరాహారదీక్ష పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిరుద్యోగులు, పోటీపరీక్షల అభ్యర్థులు

చిక్కడపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలలోపు రాష్ట్రప్రభుత్వంలోని ఉద్యోగ ఖాళీలన్నింటినీ భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న ప్రముఖ విద్యావేత్త అశోక్ సార్ చేసే నిరాహారదీక్షకు రాష్ట్రంలోని 33 జిల్లాల లైబ్రరీ విద్యార్థులు మద్దతు తెలపాలని చిక్కడపల్లి హైదరాబాద్ నగర కేంద్రగ్రంథాలయ సంస్థ నిరుద్యోగ విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం లైబ్రరీ ఆవరణలో వారు అశోక్ సార్ నిర్వహించే ఆమరణదీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిరుద్యోగ విద్యార్థులు బాలకోటి, శంకర్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అశోక్‌సార్ నిరాహారదీక్ష మొదలుపెట్టకముందే ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వెంకటేష్, లక్ష్మీకాంత్, నరేష్, మధు, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని రద్దు చేయాలి

రాంనగర్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తక్షణమే రద్దుచేయాలని మాల మహార్ నేషనల్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ మాస్టార్ దయానంద్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ ఎస్సీ వర్గీకరణను రద్దు చేసేంతా వరకు తమ పోరాటం ఆగదని ఆయన హెచ్చరించారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని వీఎస్టీ యూనియన్ కార్యాలయంలో మాల మహార్ నేషనల్ యాక్షన్ కమిటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన మాల ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా వ్యవహరించకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఆర్డినెన్స్ తీసుకువచ్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ వర్కింగ్ ఛైర్మన్ ఎం.వెంకటస్వామి, కో-ఛైర్మన్ నర్సేట్ల మల్లేశ్, పద్మారావు, నాయకులు వి.శ్రీనివాస్, కాంతయ్య, మారుతి, వెంకటయ్య, కె.లక్ష్మణ్, లలిత, పార్వతి పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానించిన ప్రొ పురుషోత్తం

ఉపాధ్యాయులను గౌరవించుకోవాలి

చిక్కడపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సమాజానికి మార్గనిర్దేశనం చేసే ఉపాధ్యాయులను గౌరవించుకోవాలని రాష్ట్ర ఉన్నతవిద్యామండలి వైస్‌ఛైర్మన్ ప్రొ.ఇ.పురుషోత్తం అన్నారు. తులసిభవన్ డివోషనల్ లిటరరీ, కల్చరల్ స్టడీస్ ఆధ్వర్యంలో శుక్రవారం త్యాగరాయ గానసభలో టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్థ డైరెక్టర్, ప్రముఖ విద్యావేత్త ప్రొ.ప్రదీప్‌కుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖటీచర్లు, లెక్చరర్లు, ప్రొఫెసర్లను ప్రొ.ఇ.పురుషోత్తమ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి సత్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయులు దేశానికి ఆధారస్తంభాలని అని పేర్కొన్నారు. గురువు విద్యాబుద్ధులతో పాటు సమాజంలో ఎలా మసులుకోవాలి, పెద్దలపట్ల గౌరవం, సమాజంపట్ల బాధ్యతను తెలియజేస్తారన్నారు. తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదేనన్నారు. తులసి భవన్ డైరెక్టర్ ప్రొ.ప్రదీప్‌కుమార్ విద్యావేత్తగా, నటుడిగా విద్యా, కళారంగాలకు తనవంతు సేవలు అందిస్తున్న అంశం ఎంతో ఆదర్శనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు ఆచార్య, బి.రాధ, ఆచార్య రత్నశ్రీ, డా.భవాని, డా.హెచ్‌కే.వందన, ఎం.భవాని, కిరణ్, విజయకుమార్‌జాదవ్, యశోద, రిజ్వానబేగం, శేషుబాబు, కె.వెంకటేశ్వర్లు, కిషన్, సుమనలత, శుభద, ధారేశ్వరి, ప్రవీణ్‌బాబు తదితర 40 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. ఆచార్య ముత్యంరెడ్డి, కోట్ల హనుమంతరావు, రాములు, షకీలాఖాసిం, రేఖారాణి తదితరులు పాల్గొన్నారు. ప్రదీప్‌కుమార్, వందనలు ప్రదర్శించిన భారతేందు హరిశ్చంద్రనాటక ప్రదర్శన శ్రోతలను ఆకట్టుకుంది.

ప్రైవేట్, ఎయిడెడ్ విద్యాసంస్థల్లో స్పెషల్ టీచర్లను నియమించాలి : ఎన్‌పీఆర్‌డీ

చిక్కడపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్, ఎయిడెడ్ విద్యాసంస్థల్లో స్పెషల్ టీచర్లను నియమించేందుకు ప్రభుత్వం చర్యలుతీసుకోవాలని వికలాంగు హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) నేతల బృందం శుక్రవారం వికలాంగుల సంక్షేమశాఖ డైరెక్టర్ శైలజ, వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ ముత్తినేని వీరయ్యకు వినతిపత్రాలు సమర్పించారు. ఈసందర్భంగా ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.వెంకట్, ఎం.అడివయ్య, కోశాధికారి ఆర్.వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి.శశికళ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ కూడా ప్రయివేట్, ఎయిడెడ్ విద్యాసంస్థల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు చదువు చెప్పేందుకు స్పెషల్ టీచర్లను నియమించడంలేదన్నారు. విద్యాశాఖ అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని డైరెక్టర్, ఛైర్మన్‌లు తమకు హామీ ఇచ్చారని తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఆజామాబాద్ డివిజన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ నాగేశ్వరరావు తెలిపారు. ఫీవర్ ఆస్పత్రి 11కేవీ ఫీడర్ పరిధిలోని అంజయ్య క్వార్టర్స్, తెలంగాణ యువతి మండలి, బర్కత్‌పుర పెట్రోల్‌బంక్ తదితర ప్రాంతాల్లో ఉదయం 12 నుంచి 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

విష జ్వరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చిక్కడపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): విషజ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అరుంధతినగర్ బస్తీ సంక్షేమసంఘం అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్‌యాదవ్ బస్తీ ప్రజలకు సూచించారు. శుక్రవారం సాయంత్రం అరుంధతినగర్‌లో పర్యటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బస్తీ వాసులను కోరారు. బస్తీలో శానిటైజేషన్ నిర్వహించాలని, దోమల నివారణ చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. బస్తీవాసులు రవీందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాలకు అడ్డంగా ఉన్న చెట్లకొమ్మలు కొట్టేయాలి

చిక్కడపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): వీధిదీపాలు వెలుగుతున్నా కూడా చిక్కడపల్లిలో అంధకారం రాజ్యమేలుతోందని వెంటనే చెట్ల కొమ్మలను కొట్టివేయాలని టీడీపీ గాంధీనగర్ డివిజన్ కన్వీనర్ భవాని శ్రీనివాస్ సంబంధిత అధికారులను కోరారు. చిక్కడపల్లి బాపునగర్, త్యాగరాయగానసభ, హనుమాన్‌టెంపుల్, పీపుల్స్‌పార్క్ లేన్‌లో చెట్లు ఏపుగా పెరిగాయని, దీంతో వీధిలైట్లకు అడ్డంగా ఉండడంతో అంధకారంగా మారిందన్నారు. రాత్రిపూట ఈ రోడ్లలో నడవాలంటేనే భయపడే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా ఈ సమస్యను అధికారులు పరిష్కరించాలని కోరారు.

ఆకట్టుకున్న పద్మశ్రీ ఘంటసాల గానామృతం



గాయనీగాయకులను సన్మానిస్తున్న చంద్రతేజ

చిక్కడపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): చంద్రతేజాలయం మ్యూజిక్ అకాడమీ సంస్థవారు సృష్టి ఆర్ట్స్ అభినందనలతో శుక్రవారం త్యాగరాయగానసభలో నిర్వహించిన పద్మశ్రీ ఘంటసాల గానామృతం కార్యక్రమం శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంది. సంస్థ అధ్యక్షుడు, ప్రముఖ గాయకుడు చంద్రతేజతోపాటు వీఏ.లక్ష్మి, వీవీ.రమణ, పి.అనంతలక్ష్మి తదితరులు ఘంటసాల గీతాలను మధురంగా ఆలపించారు. అనంతరం జరిగిన సభలో గాయనీగాయకులను చంద్రతేజ సన్మానించారు.



పారిశుధ్య కార్మికులకు స్వచ్ఛ రిక్షాల పంపిణీ

బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని పారిశుధ్య కార్మికులకు శుక్రవారం స్థానిక కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి స్వచ్ఛ రిక్షాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బి.వెంకటరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ రిక్షాల ద్వారా చెత్తసేకరణ బస్తీలలో నిర్వహించడానికి సులువుగా ఉంటుందన్నారు.

\- రాంనగర్, ఆంధ్రజ్యోతి.

శ్రీశైలం మల్లన్న సన్నిధిలో కార్పొరేటర్ దంపతులు



బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి దంపతులు శుక్రవారం శ్రీశైలంలో మల్లికార్జునస్వామి వారిని దర్శించుకున్నారు.

\- రాంనగర్, ఆంధ్రజ్యోతి

రాంనగర్ కార్పొరేటర్‌కు సత్కారం



హైదరాబాద్ జిల్లా దిశ కమిటీ సభ్యుడిగా నియమితులైన రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారిని శుక్రవారం బీజేపీ అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆర్.నరేష్, విశ్వనాథ్; వంశీ, సంగం బాల్‌రాజ్, శ్యామ్, కిషోర్, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

\- రాంనగర్, ఆంధ్రజ్యోతి